గోదావరి కెరటం దానంతటదే పాత్రాన్ని ముందుకు కదిపింది. ముద్దగా అకు నూరింది.

ఈ అంగనామణి ఆ పాళంగా ఆ ఆయిన గోరింటాకు ముద్ద ముద్దా ఊలగొట్టె రంధ్రంలోకి చొప్పించి

" ఆషాఢ మాసంబు అఖరువు కాకుండ
గోదారి తల్లికి గోరింట పట్టిస్తే! "

అంటూ పాడింది.

బ్రాహ్మణుడా వెనకాలే నిలుచుండి "నీ గోళ్ళు చూచుకో" అన్నాడు. ఆమె చేతి వ్రేళ్ళు గోరింట ముద్ద మెత్తడంవల్లా, కాలి వ్రేళ్ళు మెత్తినచోట దిగబడ్డంవల్ల ఎఱ్ఱగా పండివున్నాయి.

" ఆషాఢ మాసంబు అఖరువు కాకుండ
అదికూడ సమకూరె! మదిరాక్షి! నీకిపుడు "

అన్నాడు బ్రాహ్మణ శ్రేష్ఠుడు.

" అది " అంటే " అవగాహమా! అనురాగమా! " అని ఎందరో వ్యాఖ్యానించేరుగాని నిజంగా బ్రాహ్మణునకు ఆ అమ్మివల్ల తుదకు ముట్టింది ఒక డబ్బు. అవితే లోకానికి తట్టింది పెద్ద ఎఱ్ఱనిమబ్బు! సూర్యుడు సిబ్బిరేకంతై ఎద్దిగా క్రుంకిపోతూ ప్రవాహంమీద పరిఢవిల్లజేసేడు.

... ... ... ... ...

## గోడవిఱిగిన నూయి

ఆ వూరికి ఎన్నాళ్ళుగానో రోడ్డు రోడ్డు అని పలవరించగా తుదకు మొన్న మొన్నను ఒక ఎన్నికల సందర్భంలో తాలూకా బోర్డువారు ఒక పక్కా రోడ్డు వేయించారు. ఆరోడ్డు పొడుగు అంతా కొలిస్తే ఒక మైలు. కాని రోడ్డుపడిన తరువాత ఊళ్లో ప్రజలు పంచవర్ష ప్రణాళికక్రింద వేసికొన్న రోడ్డులు ఇరవైనాలుగట. ఫాటోలు

కూడా చూపించారు. ఆ మట్టిపోసేవాళ్ళవి, ఆ పోయించేవాళ్ళవి అవీ ఇవీని. మరిన్నీ నూతనంగా వెలిసిన పంచాయితీబోర్డువారు ఊరియొక్క కోనేటిని పరిశుభ్రంగా ఉంపించుచు, వీధులను విశాలముచేసి తుడిపించుచు "మంచిగ్రామం అది" అని అని పిస్తూ వున్నారు. ఊరు కలకలలాడుతూ జనమయమై పొలం మయమై ఎప్పుడూ కనబడుతూ వుంటుంది. ఆ ప్రజలది అంతా కాయకష్టమేనని నా వూహ! వంకాయలు కాపిస్తారు; దుంపతీగ పాకిస్తారు. చెఱుకుతోటలు వేస్తారు. మరి వరిసాగు విరివిగా కావిస్తారు. ఊరుచుట్టూ కొండలు, ఊరికి దరిదాపులో పంట చెఱువులు. అక్కడక్కడా దేశవాళీ మామిడిలు, కొబ్బరిచెట్లు, అరటిచెట్లు చెప్పక చెబుతూ వుంటాయి ఊరు అందమైన ఊరని. అయితే నా ప్రశ్న చక్కగాపడ్డ రోడ్డువిడిచిపెట్టి ఒక్కొక్కప్పుడు ప్రజ అడ్డంగా వెడతారు. ఏమని?"

నేను మొదట్లో రోడ్డమ్మట ఆ వూరినుండి మరో వూరికి వెడదామని బయలుదేరాను గాని, ఒకచోటనుండి ఒక బరువు కావడితో ఒక చాకలి రోడ్డుదిగి నడవడం చూచాను. మరి వాని వెనకాలే పగడాలపేరు మెళ్లోను, చేతుల్ని వెండి మురుగులు తళతళ లాడుతూంటే నెత్తిమీద ఒక వంకాయలతట్ట తట్టమీద తక్కెడ పెట్టుకుని ఒక అమ్మికూడా రోడ్డుదిగడం చూచాను. మరిన్నీ వారి కెదురుగా పాఠశాల బాలబాలికలు పుస్తకాలతోను, పలకలతోను రావడం చూచాను. అలాకూడా ఒక దారి ఏర్పడింది కాబోలు అని అనుకున్నాను. నేనున్నూ రోడ్డుదిగి ఆ అడ్డుదారి ఏమిటో తెలుసుకుందామని పయనమయ్యాను.

కొంతదూరం వెళ్ళేసరికి అనగా రెండు మూడు మళ్ళు, కోసివేసినవి, ఇంకా వరిమోళ్లు కాలిక్రిందపడి నలుగుతూ వున్నవి, దాటుకుంటూ పోయేసరికి దారి కిటూ అటూ చల్లబడి ఎదిగి పసుపుపచ్చగా వూచిన జనుం కానవచ్చింది. మరిన్నీ

సూర్యుడు అస్తమయారుణ బింబమై, నీరెండను ఈ జనుంపూతకు ఎర్రగా కాసుబంగారపు పూతపెట్టే మాదిరిగా కానవచ్చాడు. దూరాన్నే కొండలు ఎఱ్ఱబారి రాగితోచెయబడ్డ కలశరేకులై కొలనుల్ను కాపరచసాగాయి అక్కడోపిట్ట అక్కడోపిట్ట, పేరులు నాకు బోధపడలేదుగాని, కిచకిచ మంటూ తమ కులాయాలు చేరుకుంటూ వున్నాయి. ఆ చేలో ఆ దారినే నడిచేజనం చెప్పుకునే వూసులుకూడా ఏదో బాస అని అనిపించలేదు. అదో ఘోషలా వినవచ్చింది. మళ్లీ దూరమయ్యేది. అంటే ఇటూ అటూ ఆ అడ్డ దారిని జనంయొక్క సంవడి, ఆ జనంయొక్క మార్పుదలను బట్టి మారుతూ ఏమిభాషో అని అనుకునేటంత అస్పష్టంగా వుండేది. నడిచేజనం తెలిసినా వారనుకొనే మాటలు తెలిసేవికావు.

ఆ జనుంచేను ప్రక్కనే పెద్దకుప్ప నూర్చబడుతూవుంది. ఆ కుప్ప నూర్పుడు సంవడికూడా ఉత్సాహంగానేవుంది, కాని అదికూడా అస్పష్టమే! దూరానికి గడ్డి, ధాన్యం, గొడ్లు, పాలేళ్లు, యజమాని, కళ్లం అన్నీ గోచరింపులే! అయినా వాళ్ళు కేకేసే కేకలుగాని అదిలింపులుగాని ఇవీ అని మనం వేర్పాటుగా విమర్శించలేము.

ఏది ఎలావున్నా ఇదందా చూడగా చూడగా ఒకటిమాత్రం సత్యం అని అనిపించింది. మనిషిగావించే మార్పులవల్లనే ప్రకృతి నానాటికీ అందగించగలదని ఈ కలిగించే మార్పులు అన్నీ మానవుడు తన భోజనానికనే చేసుకుంటాడని, ఏనా బోటిగాడే వూరికేచూస్తూవుంటూ ఆనందిస్తాడని అనిపించింది.

అలా అనుకొంటూ వుండగా ఒక విచిత్ర సంఘటన తటస్థించింది. అది యిది, నేనన్న జనపచేలో తూర్పువైపుగా ఒక మామిడిచెట్టు పూతబలిసి అక్కడక్కడ గోళీకాయలంతలేని కాయలు కాసింది కనిపించింది. "అప్పుడే మామిడిచెట్లు కాయలుకాసేనే" అని అనుకున్నాను. గట్టిగా నేననుకొన్నది

విన్నాదో ఏమో నా వెనకనుండి నడచివచ్చే ఒక ఎమ్మెలాడి గోంగూరగంప మోసికొంటూ అన్నది. "మరి కోరుకొండ తీర్థానికి కోడిగుడ్లు అంత అవదండీ" అని. నే వెనక్కు తిరిగి ఆమెకు దారియిస్తూ, ఆ కాలంలో మాసం మాఘమాసముగా గుర్తిస్తూ మరి నెల్లాళ్ళకే కోరుకొండతీర్థము అని తెలుసుకొన్నవాణ్ణై చుట్టూ పరకాయించాను. మరి ఆవొక్క మామిడిచెట్టేగాని ఆ పొలాల్లో వేరేచెట్లులేవు. అదివరకు రోడ్డులేనప్పుడు తిన్నగా కోరుకొండ కొండను చూచుకుంటూ మా గ్రామంనుండి కోరుకొండ గ్రామంకు నేను నడిచివెళ్ళినదారి అదీ ఏమైనవా అని తిలకించాను. ఆరోజుల్లో ఆ దారిని "నడిందారి" అని అనేవాళ్లు. మరిన్నీ సరిగా కొన్ని మామిడిచెట్ల సందునుండి వుండేది ఆదారి. ఆ మామిడిచెట్లుకూడా ముదిమామిడిచెట్లుగా వుండి బదనిక బలిసివుండేది. ఇప్పుడవన్నీ కొట్టివేయబడ్డాయి కాబోలు అని కొంచెం విచారంతో పక్కకు తొలిగాను.

ఆ పక్కకు తొలగడంతో జనపచేలోవున్న మామిడిచెట్టు దిక్కుగా చేలోకి అడుగువేశాను. అడుగువేసిన తక్షణం అడ్డ దారిని వదిలివేశాను. పువ్వులు, ఆ మొక్కలివి చిరుగాలికి అల్లల్లాడుతూ నా మీద కొంగినట్టయినాయి. నేనున్ను ఏదారినీ నడవకున్నా ఏదోదారినే ఉన్నట్టు మైమరచిపోయాను అలాఅలా ఆ కనిపించిన మామిడిచెట్టువంక కింకా అడుగులు వేశాను. మామిడిచెట్టును తిలకించాను. మరిన్నీ దానికింద ఒక నూయి కూడా వుంది. అది అసలు కట్టునుయ్యేగాని నేడు పాడువెట్టబడి, ఎంచేతో గోడ కొంతభాగం పడిపోయి నేలమట్టంగా నిలిచివుంది. నీరుమాత్రం ఉబుకుతూవుంది. ఆ నీరు వుండడంచేత పైని మామిడిచెట్టు, ఆ మామిడిచెట్టు ఆకులు, పువ్వులు, కాయలు గాలికి తొలగినప్పుడల్లా నింగీ ప్రతిఫలించేవి.

నేనున్నూ ఆ నూతిని మిగిలివున్న గోడను ఒకవైపున అనుకొంటూ, పైనిగల చెట్టువంకకు చూచేలో చెట్టునుండి ఒక

వెంటి నూతిలోకి వ్రేలాడివుంది. "ఎందుకా అవెంటి?" అని నేను అనుకునేలో యజమాని ఆ నూతివద్దకు వచ్చాడు. యజమాని నేను అన్యోన్యం అవరకు ఎరిగివున్నవాళ్ళమే! "మీదా ఈ నూయి?" అన్నాను. "అవునండీ! తమరిలా వచ్చారేం? దారి తప్పలేదుకదా? చేనడ్డమడ్డారు లేండి!" అన్నాడు. మరి నే జవాబు చెప్పకుండానే ఇంకా అన్నాడు అతగాడు-"ఆ నూర్చే వరికుప్ప ఈ కాసిన మామిడిచెట్టు ఈ పంపు ఇవన్నీ మాదేను!" అన్నాడు.

"ఈ నూయి!" అని అడిగాను. "ఇదీ మాదేను" అన్నాడు. "అయితే నూయి చాలా పురాతనపు నుయ్యిగా తోస్తూ వుందే! గోడకూడా కొంతకొంత పడిపోయి ప్రజలకు అనర్థదాయకంగా వుంది!" అన్నాను.

"ప్రజల్ని, నాచేనడ్డమడి ఎవర్నైనా ఈలా రమ్మన్నానా" అన్నాడు మహోగ్రుడై. "రమ్మనమనలేదుగాని, వస్తారునాలాగు" అని అన్నాను చిరునవ్వునవ్వుతూ. "అందుకే ఒక గట్టివెంటి చెట్టునుండి వ్రేలాడగట్టించింది. ఎవరైనా ఈ నూతిలో పడిపోతే దానమ్మటే పైకెక్కి పోవడానికి" అని అన్నాడు కోపమంతా పోగొట్టుకున్నవాడై ఆ యజమాని.

"ఒకవేళ ఎవరైనా మామిడికాయల కోసం చెట్టెక్కి కొమ్మ తాను అవెంటికూడా తెగి నూతపడితే?" అని నేను ప్రశ్నించాను. "ఆ అపాయం ఎప్పుడూవుంది. నూతిగోడ పడిపోయినంత మాత్రాన్నే అదిరాదు. ఇంతకూ ఈ నూయి దానంతటది కప్పడేదాకా, ఈ మామిడిచెట్టుకు అవసరమేమోనని ఇలా వదిలేశాను. మామిడిచెట్టే, నూతిగోడ పాడిపాడి అయ్యేలోగా, పుల్ల విరిగిపోతే తగువేలేదు అన్నాడు. "అవునులేండి, ఏవీ శాశ్వతంకావు. కాని ఉన్నతకాలం నూయి నూతిపక్కన చెట్టు పుణ్ణియ్యడం మంచిదే" అని నేనని యజమానినుండి సెలవు తీసుకొన్నాను.

మరి నాలుగడుగులు ఆచేలో నేఅడ్డంగా తూర్పుకు వేశాను. రోడ్డు తగిలింది. అడ్డదారిని చేరుకొన్న జనంకూడా ఆరోడ్డునే నడుస్తున్నారు. "అయ్యగారూ! తమరు రావడం అలస్యమైందేమండీ?" అని నన్ను వారు అడిగారు. నేనున్నూ జరిగిందంతా చెప్పాను.

"అసలా కుప్పనూర్చాక ఈ జనంకోశాక మరెవ్వరూ చుట్టుప్రక్కల వుండరు. ఈపొద్దు కాబట్టి మీకు యజమానిగారు కనిపించారు. ఆయనరారు ఆయన పాలేళ్లురారు ఇలా! దారేపోయే వాళ్ళు ఒక్కొక్క ఇటుకే ఆ నూతిగోడను ఊడబెరికి ఆ మామిడి కాయలు కొట్టుకుంటూ వుంటారు. ఇదీ దాని వృత్తాంతం" అని చెప్పారు.

"గడ్డివెంటి?" అన్నాను. గడ్డివెంటి అన్నదికూడా ప్రజలు పన్నిన పన్నాగమే. పాలేళ్ళంతా పోగై ఒక గడ్డివెంటిచుట్టి వ్రేలాడగట్టారు ఆ మామిడి చెట్టుని. ఈపొద్దు కుప్పనూర్చుడైపోతే రేపు అగ్గిపుల్లతో దాన్ని అంటించిపారేస్తారు" అన్నారు. "నీళ్లలాగే వుంటాయి, కాయలలాగే వుంటాయి?" అన్నాను. "నీళ్ళూ కాయలూ అన్నమాటేం? నూతిలోకి చూచేవాళ్ల నీడలుకూడా అలాగే వుంటాయి. అవి ఎన్నటికి తగులడవు" అన్నారు.

మేమున్నూ రోడ్డుచివరి అవలియూరు చేరుకున్నాము.

... ... ... ... ...

## "రమ్జాం గోడ"

"ఇటు 'రంమ్జాం'గోడ అటు 'జైలు'
గోడ దాటి గోదావరి రాదనికాబోలు
రెండుగోడల మధ్యను "హట్‌మెంటు పురం" నిర్మించారు" అన్నాను ఓపొద్దు సంచారంచేస్తూ కూడావున్న స్నేహితునితో. స్నేహితుడు తద్దైకధ్యానంగా "హట్‌మెంటు పురం" యొక్క